# ...అందరిలో గుడివుంది!



కె. కృష్ణకుమారి

'సరోజా! ఎప్పుడడిగినా క్షణం తీరిక లేదంటావ్. వద్దన్నా వచ్చిపడే నీ ఆదాయాన్ని తప్పుపట్టను. కానీ — దేముణ్ణి తల్చుకోటానికి కూడా తీరిక లేని వైద్యవృత్తి—నీకు విసుగ్గా లేదూ? లేదంటావని తెల్సు. ఐనా పిల్లల్ని ఇంట్లో అప్పగించి - నేనూ-శ్రీవారూ - మా కార్లో శరవేగంగా వస్తున్నాం-నీకోసమే- ఎందుకో తెల్సా తిరుపతి దేముడి దగ్గర మా మొక్కుబడి తీర్చుకోటానికి. అలాగే తీరిక దొరకని నీకూ — కాస్త — రిలీఫ్— ఇంకాస్త పుణ్యం అంటగట్టటానికి - కేసూ గీసూ వుందని మామూలు పాట పాడక ఇదే ప్రోగ్రాం — కుని రెడీగా వుండు—' నీ రాధ-

అలసిపోయిన సరోజ-అలసటగా ఉత్తరం ముగించింది. పెదాలమీదసన్ననినవ్వువెలిగింది.

ఈసారి రాధ తనని వదిలిపెట్టదు. ఎలాగైనా తనని తీసుకువెడుతుంది — వెళ్ళాలి తప్పదు. కాని ఎలా??

పిల్లల్ని కాబట్టి రాధ మరొకరికి అప్పగించి వస్తోంది. తన బాధ్యతని ఎవరికి అప్పగించటం? బాధ్యతను అప్పగించినా తన భావాలను వారి పరం చెయ్యటం అసాధ్యం — మరెలా?

రాధ పట్టు విడువదు. ఉపవాసాల్లో — పూజాపురస్కారాలలో, తలస్నానాలలో, పట్టు చీరెలలో - మునిగితేలే రాధ — నాటికి నూరు పాళ్లూ పుట్టింటి ఆనవాయితీని పుణికి పుచ్చుకుంది.

అత్తింట్లో అక్షరాలా సాగిపోతోంది.

గీత చదవని వాడి జన్మ వ్యర్థమంటుంది. పూజలు లేని కొంప స్మశానమంటుంది. దైవ పూజను మించిన ధర్మం మరొకటి లేదంటుంది. ఇంత చిన్న వయసులో—ఇంత దైవభక్తి తనకు అబ్బటం —అదృష్టం అంటుంది.

రాధ గుర్తుకు వచ్చి సరోజ పెదాలు మధురంగా విచ్చుకున్నాయి. తన చిన్నతనమంతా చదువులోనే గడిచిపోయింది. డాక్టర్ కావాలనే కాంక్ష-కోరికా-దావానలంలా తనని చుట్టుముట్టి, నిర్విరామ కృషి ఫలితంగా తనని డాక్టర్ని చేశాయి—

డాక్టరవాలన్న తపన అప్పుడు. డాక్టరై విధి నిర్వహణ ఇప్పుడు — ఎప్పుడూ తనకి క్షణం తీరికలేదు.

రోజులో కొద్దికాలమైనా భగవంతునికి కేటాయించాలన్న రాధ కోరికను తనెలా తీర్చగలదు?

"మేడమ్ — ఆపరేషన్ కేసుకి — బి. పి. నార్మల్‌గానే వుంది—"

"ఓ.కే. ఇవాళంతా ఆ "కేస్"ని "వాచ్" చెయ్యాలి-"

నీరసంగా లేచిన సరోజ అప్రయత్నంగా వాచ్ చూసుకుంది. "అరె — నాలుగవొస్తోందే-"

ఆకలి చచ్చిపోయింది. తల దిమ్ముగా, కాళ్లు తేలిపోతున్నట్లు నీరసంగా వున్నది. కనులు మాత్రం ఎంతో తృప్తిగా వెలుగుతున్నట్టున్నాయి. తడారిన పెదాలు కూడా తృప్తిగా విచ్చుకునే వున్నాయి. ప్రొద్దుట్నుంచీ —మృత్యువుతో పోరాడి — ఒక అభాగ్యురాలిని రక్షించగలిగింది.

"తల్లీ కూటికి లేని పేదవాళ్ళం. మా ఇంటి లక్ష్మిని బ్రతికించినందుకు మా చర్మాన్ని చెప్పులుగా కుట్టినా మీ రుణం తీర్చుకోలేం— పేదలని కనిపెట్టే చల్లని తల్లివని - నలుగురూ — అనుకుంటే — విని వచ్చాం — అదృష్టంకొద్దీ మీ చేతిలోనే పడ్డాం —

ఈ మొత్తం — మీకు చాలా తక్కువ... ఇవ్వటానికే సిగ్గుగా వుంది — ఐనా —!"

కళ్ళు మూసుకున్న సరోజ గుండె కలుక్కుమంది.

అతని చేతిలో వున్న పది రూపాయిలనోటు వంక అయోమయంగా చూసింది

కరిగిన అతని కండలను పిండిన రక్త

ఓందువులతో — ఆ నోటు వెూఅగా భయంకరంగా కన్పించింది.

ఎండిపోయిన అతని గుండెలో మండుతున్న — దారిద్ర్యం సెగతో వల్లబారినట్లు కన్పించింది.

సరోజ గుండెను పట్కారుతో నొక్కినట్లయింది —

సడెన్ బ్రేక్‌తో ఆగిన కారు కుదుపుకి ఉలిక్కిపడింది.

"ఏంలేదమ్మా — కుక్కపిల్ల అడ్డంగా వస్తేనూ..."

డ్రైవర్ సంజాయిషీ వింటూనే మౌనం వహించింది సరోజ.

"పాపం — అతను — ఆ పదిరూపాయలతో పిల్లలకి ఏదైనా కొనిపెట్టి వుంటాడు— .

లేకపోతే — ఆవిడకి హార్లిక్సైనా కొని వుంటాడు — కొంటే మంచిదని తను చెప్పినట్టు గుర్తు—'

ల్పస్తిగా ఇంట్లో అడుగు పెడుతున్న

## .... అందరిలో గుడివుంది!

సరోజ — అమాంతం తనని కౌగలించుకున్న రాధని చూస్తూనే బిత్తరపోయింది.

"రాణీగారికి సుస్వాగతం — తమరి సంగతి తెలిసే — మాకు మేమే వంట చేసుకుని తిని — నీ కోసం ఎదురు చూస్తున్నాం—"

తన నడుముని చుట్టుతున్న రాధ చేతిని మృదువుగా నిమురుతూ ఆపేక్షగా చూసింది ఆమె కళ్ళవంక —

"మంచిపని చేశావు...ఇందాకే నీ ఉత్తరం అందింది..."

"కానీ ఇవాళే వస్తామనుకోలేదా? నువ్వసలు ఉత్తరం సరిగ్గా చదివుండవ్ —, డేట్సు స్పష్టంగా వ్రాశానుకూడా-చూశారా? నేను చెప్పలేదూ? మా సరూకి పేషంట్సూ హాస్పిటలూ వుంటేచాలు దగ్గర్లో పిడుగు పడ్డా చలించదు —!"

సరోజ అప్పుడే గుర్తించింది. తన ఎదురుగా రాధ భర్త భాస్కర్ కూడా వున్నట్టు —

"ఓ...మిమ్మల్ని చూడనేలేదు...!"

పలకరింపుగా ఆప్యాయంగా నవ్వుతున్న సరోజని చూసి ఆత్మీయతతో తలపంకించాడు భాస్కర్.

"పలకరింపులు తరువాత. పొద్దుట్నుంచి తిండీ తిప్పలూ లేకుండా ఆపరేషన్లో పడున్నానని — కూరలన్నీ హాట్ — హాట్‌గా అట్టిపెట్టాను...!"


రాధ మాటను ఒక్క చిరునవ్వుతో తేల్చి పారేసింది సరోజ.

"ఆకలి చచ్చిపోయింది రాధీ... ఇప్పుడు అన్నమేమిటి పోదూ" నీరసంగా కూర్చుంటున్న సరోజని జాలిగా చూసింది రాధ.

"పోనీ హాట్ కాఫీ-!"

"ఓ-కే-!"

రాధ పట్టుచీర గరగర దూరమౌతుంటే చిన్నగా నవ్వుకుంది సరోజ.



"సారీ- మీ లెటరు చదివాను కానీ-డేట్ సరిగ్గా చూసుకోలేదు. పనిపిల్ల — మీకు కావల్సినవన్నీ అందించింది కదా ?"

సరోజ మాటల్లో ఆప్యాయత — నిస్సహాయత గుర్తించిన భాస్కర్ అభిమానంగా నవ్వాడు.

"ఆ విషయంలో మీరేమీ బాధపడక్కర్లేదు-మే మొచ్చిన దగ్గర్నుంచీ, మీ ఇంటిని స్వంత ఇల్లులా వాడుకున్నాం-"

కాఫీ కప్పు అందిస్తున్న రాధని చూస్తూ చిలిపిగా నవ్వాడు భాస్కర్.

"పోన్లెండి-అదేనాకు కావల్సింది-"

కాఫీ కప్పును అందుకుంటున్న సరోజ కళ్లు తృప్తిగా నవ్వాయి.

"పిల్లల్ని వదిలి వచ్చారు కదా — బెంగ పెట్టుకోరూ ?" భాస్కర్ వంక తిరిగిన సరోజ కళ్లు రాధవైపు తిరిగి ఆగిపోయాయి.

"ఆ..రెండు మూడు రోజులకే-కొంపలేం-మునగవులేవే — మా ఆడబిడ్డ చుట్టపు చూపుగా వస్తే-పిల్లల్ని ఆవిడకి అంటగట్టేసి పచ్చేశాం-లేకపోతే తిరపతి వెళ్లాలంటే మళ్లీ పడుతుందా ? ... ఏనాటి మొక్కో-ఈనాడు తీరబోతోంటే-!"

రాధ కళ్లు మిలమిల మెరుస్తుంటే — భాస్కర్ అల్లరిగా నవ్వాడు.

"అరె...ఇంకా మనం వెళ్లలేదుగా!"

"వెడతాంగా-!"

ధీమాగా అంటున్న రాధ చేతిని ఆప్యాయంగా నొక్కింది సరోజ.

"సరూ-రేప్పొద్దున్నే మన ప్రయాణం-అన్నీ సర్దేసుకో-"

"రేపా ? ... రేపేనా?-" ఆర్డర్ జారీ చేస్తున్న రాధ వంక అయోమయంగా చూసింది.

"ఊ...రేపే-రేపేనాఏమిటి? ఈ అయ్యగారిచేత మూడు రోజులు సెలవు పెట్టించే సరికి గగనమైంది-అక్కడ పిల్లల్ని కూడా వదిలి వచ్చానా మరి ?-త్వరగా వెళ్లివచ్చేస్తే తీరిపోతుంది-"

"ఏమిటి తీరిపోయేది ?"

భాస్కర్ కళ్లలో కొంటెతనం పదునుగా కన్పించింది.

"నీ తలకాయ్-ఇప్పుడు నీతో తర్కాలు పెట్టుకునే వ్యవధి నాకు లేదు — సరూ ఇక నువ్వు బయలుదేరాలంతే-!"

"ఇంత అనుకోకుండా ఎలాగే-!"

నీళ్ళు నములుతున్న సరోజని మందలింపుగా చూసింది.

"నిన్నిలాగే తీసుకువెళ్ళాలి — నెలరోజులు ముందుగా చెప్పినా నువ్వు చెప్పే సమాధానం ఇదే— మా పెళ్లికొస్తానన్నావ్ రాలేదు — తరువాత నీకోసం ఎన్ని ఫంక్షన్స్ పెట్టినా రాలేకపోయావ్. అబ్బాయి పుడితే తల నీలాలిస్తానని మొక్కుకున్నా — ఈసారి నువ్వు తప్పనిసరిగా రావల్సిందే- రేపు నీకు పెళ్లై, పిల్లా పాపా పుడితే అసలు రావటానికే నీకు వీలుండదు-"

రాధని నిస్సహాయంగా చూసింది సరోజ.

"బాబేదే వాడికి మొక్కు లేదా ?"

"చిన్న సన్యాసి వాడిప్పుడే తిప్పటం ఎందుకూ ? ఐనా మొక్కు నాకేగానీ వాడికి కాదుగా-!"

ఆరిందాలా కళ్ళు తిప్పుతున్న రాధ, సరోజని బలవంతంగా లేవదీసింది.

"లే లే-కాస్త టిఫిన్ నోట్లో పడేసుకుని ప్రయాణానికి తయారవు. ఇరవైనాలుగ్గంటలూ రోగులతో చుట్టుకుంటే పుణ్యమూ పురుషార్థమా ?"

సోఫా వెనుకకు వాలిన భాస్కర్ రాధ పెద్దరికాన్ని చూడలేనట్లు కళ్ళు మూసుకున్నాడు.

"కష్టంరాధీ--ముందు నోటీస్ లేకుండా రెండురోజులు హాస్పిటల్ వదిలి రావాలంటే"

"ఏమౌతుందేం—ఈ ఊళ్ళో నువ్వొక్కత్తెవే డాక్టరువా ? నువ్వు లేనప్పుడు జనాలు బ్రతకలేదా ? నువ్వు లేకపోతే బ్రతకరా ?"

"అదికాదే—!"

సరోజ మాటను మధ్యలోనే త్రుంచేసింది రాధ.


"అదీలేదూ ఇదీలేదూ—ఈ ఊబిలోంచి ఒక్కరోజైనా బైటకొచ్చి హాయిగా వుండాలని వుండదేం నీకు ? మనమెంత గొప్పవాళ్లమైనా దేముడి సహాయం మనకి వుండి తీరాలి" పట్టుదలగా అంటున్న రాధని మౌనంగా చూస్తూ వుండిపోయింది సరోజ.

"బాధ్యతలను వదిలి అంతదూరం తనని చూడటానికి వెడితేనేగాని దేముడి సహాయం మనకు వుండదంటావా రాధా!"

మనసులోని మాటని పైకి అనలేక పోయింది సరోజ. కదలక తప్పలేదు. రాధ కోరిక తీర్చటంలో న్యాయం వుందనిపించింది. తనతో వెళ్లాలని — ఎంతో దూరం నుంచి ఎంతో సరదాగా వచ్చిన రాధని—నిరాశ పరచటం అన్యాయంగా కన్పించింది.

ప్రతిదానికీ తనతో లంకె పెట్టుకునే రాధ కోరికల్ని వేటినీ తీర్చలేదు తను. ఎంతో నమ్మకంతో వచ్చిన రాధని భర్త ముందే చిన్నబుచ్చటం తన ప్రకృతికే విరుద్ధం.

అందుకే తనకు తెల్సిన డాక్టర్‌కి ఫోన్ చేసి ఇవాళ ఆపరేషన్‌చేసిన కేసునీ—తొందర లేని మరో మూడు కాన్పుకొచ్చిన కేసుల్నీ వప్పచెప్పి నిశ్చింతగా బయలుదేరటానికి సన్నాహాలు చేసుకుంది సరోజ.



ఆ రాత్రంతా రాధ సరోజని నిద్రపోనివ్వలేదు. భాస్కర్ మంచి తనాన్ని, పిల్లల అల్లరినీ, తన దైవభక్తినీ—దాన్ని సరోజ కూడా అలవర్చుకునే సూత్రాలనూ తెల్లవార్లూ చెపుతూనే వుంది.

తెల తెల వారుతుంటే రాధా సరోజా ఉత్సాహంగా సామాన్లన్నీ కారులో జేరేసి పూవ్వలరు చుట్టుకుని క్షణాలమీద తయారైపోయారు.

రాధ సంతోషం చూస్తుంటే సరోజ గుండెలు తృప్తితో నిండిపోయాయి.

సరోజ ఆనందం చూస్తుంటే రాధ హృదయం గర్వంతో ఉప్పొంగి పోతోంది.

ఇద్దర్నీ ముచ్చటగా చూస్తున్న భాస్కర్ స్టీరింగ్‌మీద చెయ్యి వేస్తూ నవ్వుతూ అన్నాడు.

"అంతా బాగానే వుంది కానీ స్నేహితురాళ్లిద్దరూ కలిసి నన్ను మర్చిపోయారంటే అసలే శలవు లేని మనవని అవుతైపోతుంది. మీ ఇద్దరికీ అంటే అడిగే బాస్ లేడు"

రాధ నవ్వుతో శృతికల్పిన సరోజ నోరు టక్కున మూతపడింది.

కను బొమ్మలు ముడిచిన రాధ చివ్వున వెనుకకు తిరిగింది. నడిచివస్తున్న శవంలాంటి ఆకారం చేతిలో చావుకి సిద్ధంగా వున్న స్త్రీ కళేబరం.

క్షీణించిన అతని గొంతులో అపశృతులు పలుకుతున్న గుండెనిండిన ఆవేదనా — గుండెలు చీల్చే మృత్యు భీతి—

బక్కచిక్కిన కుక్కపిల్లల్లా ఓపిక లేకుండా శోకాలు పెడుతున్న దరిద్రం ఈనిన పిల్లల ఆర్తనాదాలు.

వింటూనే—చూస్తూనే — చటుక్కున డోరు తెరిచి ముందుకు దూకింది సరోజ.

రాధ బిక్కమొహం వేసి, భాస్కర్ వైపు చూసింది.

"అమ్మా తల్లీ ఇంటిదాని పేనం. ఇంటి దీపం ఆరిపోతావుంది. రచ్చించు తల్లీ ... నాతల్లీ రచ్చించు—"

సరోజ పాదాలకు ఆ కళేబరం చల్లగా తగిలింది.

ముందుకు వొంగి ముంజేతిని అందుకున్న సరోజ, పరిస్థితిని అర్థం చేసుకుంది.

ఎక్కిళ్ళ మధ్య అతని కథనం వింటూనే సర్వం అర్థంచేసుకుంది. ఆమెకి కడుపులోనే ట్యూబ్ పగిలి గర్భం విచ్ఛిన్నమైపోయింది.

## ....అందరిలో గుడివుంది!

షాక్‌లో వున్న ఆమె చావుకి వెంట్రుకవాసి దూరంలో వుంది. ఏమాత్రం ఆలస్యం చెయ్యకూడని ఎమర్జన్సీ కేసిది.

అయోమయంగా చూస్తున్న సరోజకు నిస్సహాయమైన ఆమె భర్త బీద చూపులు ఈటెల్లా గుచ్చుకుంటున్నాయి.

తల్లికోసం అలమటిస్తున్న అపసిపిల్లల చూపుల్లో వాళ్ళకేఅర్థంకాని తనపైని ఆశ— ఆరాధనా లీలగా కన్పిస్తూ సరోజ రక్తాన్ని మరిగిస్తోంది.

"అడుక్కునే పేదముండా వోళ్ళం దర మాసుపత్తిరికి తూగలేనోళ ం, తల్లీ... పేనాల

### ఇంటింటి చిట్కాలు

బట్టలమీద పొరపాటున 'పెయింట్' మరకలైతే వెంటనే టర్పెంటైన్ రుద్ది ఆనక సబ్బుతో ఉతకాలి

* * *

అరటికాయ ముక్కలు తరిగితే చేతులు నల్లగా అయిపోతాయి అని బెంగ పడకండి. చేతులకి 'నూనె' రాసుకొని తరగండి.

* * *

కందగడ్డ కూరకి దురద పోవాలి అంటే అరకిలో కందకి యాభై జామిఆకులు చొప్పున వేసి వుడికిస్తే సరి దురద పోతుంది అంటారు.

— ఎస్. భువనేశ్వరమ్మ.

మీద తీసి అందరికీ నొకటే పేనాల విలవా అందరికీ నొకటే—పల్లని తల్లీవని నీ పాదాల కాడడేశాను ... నన్నూ, పిల్లలనీ రచ్చించు తల్లీ ...!"

అతని కన్నీళ్లు కాలిన ఇనుములా పాదాలను కాల్చేస్తున్నాయి.

పిచ్చిగా తలతిప్పి చూసింది సరోజ.

భాస్కర్, రాధల ఆకారాలు అస్పష్టంగా కన్పిస్తున్నాయి. స్పష్టంగా చూడలేని సరోజ తలవాల్చుకుంది. ఎంతో సరదా పడుతున్న ప్రాణమిత్రురాల్ని నిరాశపరచనా?

కటిక పేదల కన్నీళ్ళు తుడవనా?

ఈసారి వెళ్ల లేకపోతే మళ్ళీతనకీ అవకాశం రాదు. ఆలస్యం చేద్దామన్నా భాస్కర్‌కి శలవులేదు ఇప్పుడే వెళ్ళిపోవాలి.

కానీ—

ఏమాత్రం ఆలశ్యం చేసినా—నిండు పాణం దక్కదిక్కడ. పేలికలు వ్రేళ్లాడుతున్న వాళ్ళనుంచి — ఆశించే ప్రతి ఫలం మాట టుంచి— ఇప్పుడు జరగబోయే ఆపరేషన్‌కి— కొన్ని వందలు ఖర్చవుతుంది, రక్తంతో సహా.

అన్నీ తనే స్వయంగా పెట్టుకోవాలి. తప్పదు. అటు తన సుఖాన్ని వొదులుకుని— స్నేహితురాల్ని చిన్నబుచ్చి స్వంత డబ్బు కొన్ని వందలు పెట్టి...ఆపరేషన్ చెయ్యాలంటే!

సరోజ తల తిరిగి పోతున్నట్లనిపించింది.

"భగవాన్! ఏం చెయ్యను? ఏం చెయ్యను? ఇప్పుడేం చెయ్యాలి?"

పగిలిపోతున్న తలను రెండు చేతుల మధ్య నొక్కుతూ నిలబడిపోయింది.

"సరూ— ఏమిటింకా ఆలోచిస్తున్నావ్— ఊళ్ళో డాక్టర్లే లేరా? ఒక్కనిముషం ఆలశ్యంగా వాళ్లొచ్చారనుకో!"

"అప్పుడు ఇంటిదాని పేనాలే పోయేవితల్లీ— ఇంకే డాక్టరూ— ఈ యమ్మలా ఆలోసించదు. సూడదు. ఆ దేవుడే ఈ తల్లి రూపేనా సేనా మార్లు 'మమ్మలని—ఆదుకున్నాడు."

"ఆదేముడే...ఆ దేముడే—"

అస్పష్టంగా గొణుక్కుంటున్న— సరోజకి కర్తవ్యం స్ఫురించింది.

చావుకు దగ్గరౌతున్న ఆ అసహాయ శరీరంలో, తన లోనే దైవాన్ని వెతుక్కుంటున్న ఆ నిరుపేదల కళ్లలో దైవత్వం మెరుపులా కన్పించింది.

"ఇప్పుడు తిరుపతి వెళ్ళినా—కొన్నివందలు ఖర్చవుతాయి— పోనీ ఆ డబ్బుతోనే ఈ ఆపరేషన్ చేస్తే...!"

ఒక నిశ్చయానికి వచ్చిన సరోజ కళ్ళు అంతులేని తృప్తితో మెరిశాయి. మస్తిష్కంలో పట్టిన మేఘాలు క్షణంలో పటాపంచలయాయి.

* * *

ఆపరేషన్ జయప్రదంగా పూర్తిచేసిన సరోజ తృప్తిగా టేబిల్‌మీద తల వాల్చుకుంది.

ఇప్పుడు తను ఖర్చుపెట్టిన డబ్బు సద్వినియోగమైనట్టు గుండెల్లో గంటలు—గుడి గంటల్లా మధురంగా మ్రోగుతున్నాయి.

"ఇంక సరూతో ప్రయాణం పెట్టుకోకూడదు బాబూ— తనకి దేముడ్ని చూసే

## దేశంలో తపాలా సౌకర్యాలు

మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశంలో పోస్టాఫీసుల సంఖ్య అయిదురెట్లు పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటికి దేశంలో కేవలం 22,116 పోస్టాఫీసులు మాత్రమే ఉండేవి కాగా ఈ సంవత్సరం మార్చి 1వ తేదీ సరికి వాటి సంఖ్య 1,16,991కి పెరిగింది. వీటిలో 1,05,289 పోస్టాఫీసులు గ్రామ ప్రాంతాలలోను, 11,453 పోస్టాఫీసులు పట్టణప్రాంతాలలోనుఉన్నాయి. ప్రస్తుతం దేశంలో 18 సంచార తపాలా కార్యాలయాలుకూడా ఉన్నాయి. రాత్రివేళలలో పనిచేసే పోస్టాఫీసులు 131 ఉన్నాయి.

1947 లో ప్రతి 146 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంగల ప్రాంతానికి, 16,134 మంది జనాభాకూ ఒక పోస్టాఫీసు ఉండగా ప్రస్తుతం ప్రతి 27.37 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంగల ప్రాంతానికి, 4,687 మంది జనాభాకూ ఒక పోస్టాఫీసు ఉంది. 1947 లో సగటున 30 గ్రామాలకు ఒక పోస్టాఫీసుమాత్రమే ఉండగా ఇప్పుడు సగటున ప్రతి 6 గ్రామాలకు ఒక పోస్టాఫీసు ఉంది.


మన దేశంలో గల రాష్ట్రాలన్నిటిలోకీ పెద్దదయిన ఉత్తర ప్రదేశ్ పోస్టాఫీసుల సంఖ్యలో ప్రథమ స్థానం ఆక్రమించగా ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ స్థానం వహిస్తున్నది. ఉత్తర ప్రదేశ్‌లో 14,583, ఆంధ్ర ప్రదేశ్ లో 14,049, తమిళనాడులో 10,859, మహారాష్ట్రలో 9 413, బిహారులో 9,110 పోస్టాఫీసులు ఉన్నాయి. అయితేనేం ఉత్తరాలు ఆలస్యంగా అందటం రానురాను ఎక్కువై పోతున్నది కదా!

---

అదృష్టంలేదు...మనమెంత ప్రాకెయపడితే మటుకు ఏం ప్రయోజనం ?

అన్నట్లు బుజ్జిగాడు పదినగార్ని ఏమేడి పిస్తున్నాడో ఏమిటో పసివాడికి నీళ్లు కొత్త చేస్తాయని తేలేదుకానీ—పోనీ వాళ్ళి తీసుకు వచ్చినా బావుండిపోను వింటున్నారా ?"

అం తిప్పని భాస్కర్ చేతిలో కాను పెట్టగా దూసుకుపోతుండే మౌనంగా కొంతసేపు చూసి ఇంక మాట్లాడేదేమీ లేనట్లు కళ్లుమూసుకుని వెనుకకు వాలింది రాధ.



## * దేవీ కటాక్షం *

దేవుని మనస్సు కంటే దేవి మనస్సు మెత్తనిది. ఎంతో ప్రాధేయ పడితేనేగాని భగవంతుని మనస్సు కరగదు. కాని,భక్తుని ప్రార్థనకే దేవి మనస్సు నవనీతం వలె కరిగిపోయి, భక్తుని కోరికను సఫలం చేస్తుంది.

చెరలో యాతనలు పడుతున్న రామదాసు శ్రీరామునికి మొర పెట్టుకొనగా ప్రయోజనం కానరాలేదు తర్వాత సీతమ్మను ప్రార్థించగా, ఆమె మనస్సు కరిగి రాముని హెచ్చరించిన తర్వాతనే రామదాసుకు బంధన మోక్షం కలిగింది. శ్రీరామకృష్ణ పరమహంస దక్షిణేశ్వరంలో కాళీమాతను పూజించి, ఆమె అనుగ్రహం వల్లనే తన తపస్సాధనకు తగిన ప్రతిఫలాన్ని పొందినట్లు అందరికీ తెలుసును.

లోకంలోని పద్ధతి కూడా దీనికి అనుగుణంగానే ఉంటున్నది. ఏ విషయంలోనైనా సరే, పురుషునివల్ల కార్యం జరగకపోతే స్త్రీ మూలంగా దానిని సులభంగా సాధించవచ్చును. దీనికి ఒక ఉదాహరణం—

సంపన్నుడైన ఒక బట్టల వర్తకుడు ఉన్నాడు. వారి యింటి పురోహితుడు ఒక బీద బ్రాహ్మణుడు. ఒకప్పుడు ఆ పురోహితుడికి, తన విలువైన పుస్తకాలు కట్టుకోడానికి ఒక గజం గుడ్డ కావలసి వచ్చింది అతడు ఆ వర్తకుని యింటికిపోయి,ఆయనను అడుగగా లోభియైన ఆ వర్తకుడు "అయ్యో! ఒక గంటకిందట అడిగి వుంటే మీరు కోరిన గుడ్డ యిచ్చి వుండేవాణ్ణి. ఇప్పుడు అలాటి గుడ్డలు లేవు. ఉన్నప్పుడు తప్పకుండా యిస్తాను. అప్పుడప్పుడు జ్ఞాపకం చేస్తూ వుండండి"అని అంటూ తన అంగడికి వెళ్లిపోయాడు.

పురోహితుడు తనవర్తకుని ఏదో అడగటం, అతడు ఏదోచెప్పి అంగడికి వెళ్లిపోవడం వర్తకునిభార్య యింటిలోపలనుంచే గమనించి నిరాశతో వెళ్లిపోతున్న పురోహితుని పిలిపించి "స్వామి ! మీరు వచ్చిన పని ఏమిటి ?" అని ప్రశ్నించింది అతడు తనకోరికనూ, వర్తకుని సమాధానాన్ని తెలియజేశాడు. ఆమె "మీరు ఇంటికి వెళ్లండి. రేపు ఉదయానికి మీ యింటికి మీరు కోరిన వస్త్రం వస్తుంది" అని చెప్పి పంపివేసింది.

రాత్రి పొద్దుపోయాక కొట్టు మూసి ఆమెభర్త ఇల్లు చేరుకున్న వెంటనే ఆమె "నాకు మూడుగజాల మంచిగుడ్డ, విలువైన దోవతులు రెండు కావాలి. వెంటనే తీసుకు రండి" అన్నది. 'ఉదయాన్నే తీసుకువస్తాను' అని అతడు అంటే "వీలు లేదు. ఇప్పుడే కావాలి. ఇప్పుడు ఇవ్వకపోతే మరి అక్కరలేదు" అని గట్టిగా చెప్పింది. ఆమెమాటకు ఎదురాడ లేని ఆ వర్తకుడు వెంటనే బజారు వీధికిపోయి, కొట్టు తెరిచి వాటిని తీసుకొనివచ్చి భార్య కిచ్చాడు. "ఎందుకు ?" అని ప్రశ్నించనైనా లేకపోయాడు.

వర్తకుని భార్య మర్నాడు ఉదయం వాటిని ఒక చీటీతో కూడా ఆ పురోహితుని యింటికి పంపింది. ఆ చీటిలో ఏమున్నదంటే — "స్వామి ! ఇకమీద మీకు ఏమి కావలసినా మా యజమానిని అడగవద్దు. నన్నే అడగండి. అడిగిన వెంటనే తప్పకుండా మీ కోరిక నెరవేరుతుంది" అని.

---

ది 1 7-'75 నుండి యీ దిగువ నుదహరించిన వారిని ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారతి అను వారి స్వంత బాధ్యలపై విక్రయించుటకు మా న్యూస్ వెండరుగా నియమించడమైనది.

పేరు : శ్రీ జి ఎల్ జె గుప్తా,
బెంగుళూరు

మేనేజరు, ఆంధ్రపత్రిక.